**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక :150 | సోమవారం, డిసెంబర్ 30, 2024 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


### అనంతరాజుపేట ఉద్యానవనంలో

# రోజుకో అవినీతి బాగోతం

### ప్రస్తుత ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్... అనంతరాజుపేట ఉద్యానవనంలో ప్రిన్సిపాల్ గా ఉన్నప్పుడు జరిగిన అవినీతి బాగోతం

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ డిసెంబర్ 29 జన సముద్రం న్యూస్ :** వై ఎస్ ఆర్ ఉద్యాన విశ్వావిద్యాలయం పరిధిలోని అన్నమయ్య జిల్లా అనంతరాజుపేట ఉద్యాన కళాశాలకు సంబంధించి రోజుకొక అవినీతి వెలుగులోకి వస్తుంది. 2014-16 సంవత్సరంలో అనంతరాజుపేట ఉద్యాన కళాశాలకు విశ్వావిద్యాలయం బొలేరో వాహనాన్ని అప్పటి ప్రిన్సిపాల్ ప్రస్తుత ఇంచార్జి వైస్ ఛాన్సలర్, ఒక సీనియర్ ఎంటమాలజీ ప్రొఫెసర్ మరియు ఇంకొందరు బోధనా సిబ్బంది తిరుపతిలో నివాసం ఉండేవారు. రోజూ కాలేజీ బొలెరో వాహనంలో అనంతరాజుపేటలోని ఉద్యాన కళాశాల నుండి తిరుపతికి 110 కిలోమీటర్లు వెళ్ళివచ్చేవారు. విశ్వావిద్యాలయం వాహనాన్ని పై అధికారుల అనుమతి లేకుండా తిరుపతికి వెళ్ళిరాడానికి తిప్పడమే కాకుండా విశ్వావిద్యాలయం కళాశాల అభివృద్ధి కోసం కేటాయించిన బడ్జెట్ నుండి ఇందనాన్ని వాడరని అలా దాదాపు మూడు సంవత్సరాలపాటు విశ్వావిద్యాలయం ఇందనంతో వాహనాన్ని తిప్పారని తెలిసింది. అందుకుగాను లక్షల రూపాయలు తమ వ్యక్తిగత ప్రయాణానికి నిబంధనలకు పూర్తి విరుద్ధంగా ఖర్చు చేసారని తెలిసింది. ఆ సమయంలో కళాశాల రెగ్యులర్ డ్రైవర్‌ను పక్కన పెట్టి తమకు అనుకూలమైన తన దగ్గరుండే ఒక అటెదర్‌ని మరియు కాంట్రాక్టు డ్రైవర్ని ఉపయోగించారని తెలిసింది. రాత్రుళ్లు కాలేజీ

(మిగతా 2వ పేజీలో)






# ఏపీలో మరో భారీ ప్రాజెక్టు

ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో నీటిపారుదల శాఖపై చంద్రబాబు సమీక్ష

ప్రతి ఎకరాలకు నీళ్లిచ్చేలా ప్రణాళిక

సముద్రంలో వృధాగా కలిసే నీటిని మళ్లించే బృహత్ ప్రాజెక్టుకు ప్రతిపాదనలు

కేంద్రం సాయం తీసుకోవాలని నిర్ణయం

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ ఉండవల్లిలోని తన నివాసంలో నీటిపారుదల శాఖ పై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్ల ఇచ్చి... రాష్ట్రాన్ని 100 శాతం కరువు రహిత రాష్ట్రంగా మార్చేందుకు భారీ ప్రణాళికలను అమలు చేయాలని నిర్ణయించారు. ఒకవైపు పోలవరం పూర్తి చేయడం ద్వారా 8 ఉమ్మడి జిల్లాలకు మేలు జరుగుతుందని, పోలవరంతో ఉత్తరాంధ్రలోని మూడు ఉమ్మడి జిల్లాలతో పాటు ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు,

(మిగతా 2వ పేజీలో)



## ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్ల బలవన్మరణం

అప్పుల బాధతో ఒకరు, తనను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని మరొకరు


ఉమ్మడి మెదక్ జిల్లాలో కలకలం



## తండ్రీకొడుకులు ఇద్దరినీ ఇరికించేందుకే హరీశ్ రావు సిట్ కోరారు: మంత్రి కోమటిరెడ్డి

మామ, బావమరిదిపై కోపంతో హరీశ్ రావు విచారణ కోరారన్న మంత్రి

సీఎం విచారణకు ఆదేశించారని వెల్లడి.. ఒకరో, ఇద్దరో జైలుకు వెళతారని వ్యాఖ్యలు



## మత్తుమందు దొరకని రాష్ట్రంగా తెలంగాణ

9.87% పెరిగిన క్రైమ్.. రికవరీలు అద్భుతం.. పక్కా వ్యూహంతో సైబర్ నేరాలకు అడ్డుకట్ట

సొత్తును వెనక్కు తేవడంలో రాష్ట్రం టాప్.. ఫోన్ ట్యాప్ కేసులో ఇంటర్‌పోల్ సాయం

'సంధ్య థియేటర్'పై విచారణ సాగుతోంది.. వార్షిక నివేదిక విడుదలలో డీజీపీ జితేందర్



# రంగారెడ్డి జిల్లాకు ఎయిమ్స్ వర్సిటీ

200 ఎకరాల భూమి లభిస్తే ఏర్పాటు.. కన్హా శాంతివనం.. అద్భుత ప్రపంచం

పర్యావరణానికి మీ సేవలు అమోఘం.. నిర్వాహకుడు కమలేశ్‌తో రేవంత్

ఆర్‌ఆర్‌ఆర్ టెండర్లపై మంత్రి కోమటిరెడ్డికి సీఎం అభినందనలు

# ఏపీ కొత్త సీఎస్ విజయానంద్

## నియామక ఉత్తర్వులు జారీ

**రాష్ట్రాభివృద్ధికి ఇద్దరూ కలిసి పనిచేయండి**

**సాయిప్రసాద్, విజయానంద్‌లకు సీఎం సూచన**

**నియామకానికి ముందు ఇరువురితో భేటీ**

అమరావతి, డిసెంబరు 29 : రాష్ట్ర ప్రభుత్వ తదుపరి ప్రధాన కార్యదర్శిగా కె. విజయానంద్ నియమితులయ్యారు. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ(పొలిటికల్) కార్యదర్శి ఎస్. సురేశ్‌కుమార్ ఆదివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ మంగళవారం(31వ తేదీ) పదవీ విరమణ చేయన్నారు. ఈ నేపథ్యంలో తదుపరి ప్రధాన కార్యదర్శిగా కె. విజయానంద్‌ను సీఎం చంద్రబాబు ఎంపిక చేశారు. అనంతరం ఆయన నియామకానికి సంబంధించిన ఉత్తర్వులు విడుదలయ్యాయి. కాగా, ఈ పోస్టుకు ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారుల పేర్లు వినిపించాయి. వీరిలో జి. సాయి ప్రసాద్ పేరు ప్రముఖంగా తెరమీదికి వచ్చింది. అయితే, ఈయనకు సర్వీసు ఇంకా ఉండడంతో విజయానంద్ వైపే చంద్రబాబు మొగ్గు చూపారు. కాగా, తనకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన

(మిగతా 2వ పేజీలో)



# ఏపీలో మరో భారీ ప్రాజెక్టు

ప్రకాశం జిల్లాలకు కూడా లబ్ధి చేకూరుతుందని చంద్రబాబు తెలిపారు. గోదావరి నదిలో వరదల సమయంలో సరాసరి ఏటా 2 నుంచి 3 వేల టీఎంసీల నీరు వృధాగా సముద్రంలో కలుస్తోందని, ఈ నీటి నుంచి 280 టీఎంసీలను వరదల సమయంలో తీసుకోవడం ద్వారా... కృష్ణా డెల్టాకు, రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాలు సహా ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు లబ్ధి చేకూర్చేందుకు కార్యచరణ తీసుకువస్తున్నట్లు వివరించారు. రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చేందుకు గోదావరి నీటిని బనకచర్లకు తరలించడమే మార్గం అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అటు పోలవరం, ఇటు ఈ కొత్త ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో ప్రతి ఎకరానికి నీళ్లిచ్చే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు

**ప్రాజెక్టు వివరాలు**

ఈ భారీ ప్రాజెక్టు ద్వారా విస్తృత స్థాయిలో రాష్ట్ర రైతాంగానికి, ప్రజలకు, పరిశ్రమలకు మేలు జరగబోతోంది. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే 80 లక్షల మందికి తాగునీరు, 7.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు కొత్తగా సాగునీరు అందుతుంది. దీనితో పాటు 22.5 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించవచ్చు. పరిశ్రమలకు దాదాపు 20 టీఎంసీల నీటిని వినియోగించవచ్చు. దీని కోసం రెండు మూడు రకాల ప్రతిపాదనలు సిద్ధం చేశారు. గోదావరి నీటిని కృష్ణా నదికి తరలిస్తారు. కృష్ణా నది నుంచి నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా బొల్లాపల్లి రిజర్వాయర్‌కు తరలిస్తారు. 200 టిఎంసిల సమర్థ్యంతో బొల్లాపల్లి రిజర్వాయర్ నిర్మిస్తారు. అక్కడి నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్‌కు నీటికి తరలిస్తారు. బొల్లాపల్లి నుంచి బనకచర్లకు 31 కి.మీ టన్నెల్ ద్వారా నీటిని తరలిస్తారు. బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ నుంచి తెలుగుగంగ, %వా=దీజ%, నిప్పుల వాగుకు నీళ్ళు వెళుతుంటాయి. నిప్పుల వాగు ద్వారా సోమశిల, కండలేరుకు నీటిని తరలిస్తారు. ఇప్పుడు ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చే నీటిని వివిధ లిఫ్టులు, కాలువల ద్వారా అన్ని ప్రాజెక్టులకు తరలిస్తారు.

**కేంద్ర ఆర్థిక సాయానికి ప్రయత్నాలు**

ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈ ప్రాజెక్టు చేపట్టడం అంత సులభం కాదు. అయితే ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే ఇదే పెద్ద గేమ్ ఛేంజర్ అవుతుందని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం రూ.70 వేల కోట్ల నుంచి రూ.80 వేల కోట్లు ఖర్చు అవుతుందని తెలుస్తోంది. 54 వేల ఎకరాల భూ సేకరణ జరపాల్సి ఉంటుంది. 4 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. పెద్ద మొత్తంలో ఫారెస్టు భూములు కూడా సేకరించాల్సి ఉంటుంది. ఇవన్నీ జరగాలంటే భారీ వ్యయం అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇంత వ్యయం చేసే అవకాశం లేదు. దీంతో ఈ ప్రాజెక్టు అవసరాన్ని, ప్రయోజనాలను కేంద్రానికి వివరించిన ముఖ్యమంత్రి కేంద్ర సాయం కూడా తీసుకుని దీన్ని పూర్తి చెయ్యాలని భావిస్తున్నారు. ఈ వారంలో జరిగిన ఢిల్లీ పర్యటనలో కేంద్ర పెద్దలతో ఈ ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు చర్చించారు. కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్‌కు ప్రాజెక్టు అవసరాన్ని వివరించి ఆర్థిక సాయంపై విన్నవించారు.

# రంగారెడ్డి జిల్లాకు ఎయిమ్స్ వర్సిటీ

షాద్‌నగర్/నందిగామ, డిసెంబరు 29 : దేశంలో ప్రఖ్యాతి గాంచిన 'అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్)' యూనివర్సిటీని రంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. వర్సిటీ ఏర్పాటుకు 200 ఎకరాల భూమి అవసరమవుతుందన్నారు. భూమి దొరికితే ఎయిమ్స్ వర్సిటీని రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం రంగారెడ్డి జిల్లా చేగూరులోని కన్హా శాంతివనాన్ని సందర్శించారు. శాంతివనం నిర్వాహకుడు కమలేశ్ పటేల్‌తో సుమారు రెండు గంటల పాటు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎయిమ్స్ వర్సిటీ ఏర్పాటుపై చర్చ జరిగింది. అయితే వర్సిటీ ఏర్పాటుకు అవసరమైన భూమిని ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కమలేశ్ సీఎంతో చెప్పినట్లు తెలిసింది. కన్హా శాంతివనం తెలంగాణకు గర్వకారణంగా నిలుస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కన్హా శాంతివనం అద్భుత ప్రపంచమని.. ఇక్కడ పెద్దఎత్తున మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం అభినందనీయమని సీఎం కొనియాడారు. శాంతివనం గురించి విన్నానని, ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తుంటే ఎంతో ఆహ్లాదకరంగా ఉందని చెప్పారు. యోగా, ధ్యానం, పర్యావరణ సంరక్షణ గురించి ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల వల్ల దేశానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న శాస్త్రవేత్తలను ప్రోత్సహించడంతో పాటు కాలుష్య నివారణకు చేపడుతున్న కార్యక్రమాలు బాగున్నాయని కమలేశ్‌ను ప్రశంసించారు. అలాగే శాంతివనంలో సాఫ్ట్ స్కిల్స్, కళ్లకు గంతలు కట్టుకుని రంగులను గుర్తించడం, పదాలను చదవడం వంటి విద్యార్థుల నైపుణ్యాలను చూసిన సీఎం.. వారిని అభినందించారు. శాంతివనంలోని రెయిన్ ఫారెస్ట్, టిష్యూ కల్చర్ ల్యాబ్‌ను పరిశీలించారు. అనంతరం కమలేశ్ పటేల్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి రేవంత్‌రెడ్డి మొక్కను నాటారు. సుమారు 1400 ఎకరాల్లో విస్తరించి ఉన్న కన్హా శాంతివనాన్ని సీఎం రేవంత్ బ్యాటరీ కారులో కూర్చొని కలియతిరిగారు. శాంతివనంలో ఉన్న వివిధ దేశాల మొక్కలు, వాటి అవసరాల గురించి కమలేశ్ పటేల్‌ను అడిగి తెలుసుకున్నారు. ఇంతటి ప్రశాంత వాతావరణాన్ని కల్పించడం పట్ల సీఎం హర్షం వ్యక్తం చేస్తూ తీరిక ఉంటే మళ్లీ వచ్చేందుకు ప్రయత్నం చేస్తానని చెప్పారు. కాగా, సీఎం రేవంత్ కంటే ముందుగా కన్హా శాంతివనాన్ని మంత్రి పొన్నం సందర్శించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రాన్ని తెలంగాణలో నిర్మించడం ఇక్కడి ప్రజల అదృష్టమని చెప్పారు.

# ఏపీ కొత్త సీఎస్ విజయానంద్

సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు విజయానంద్ ధన్యవాదాలు తెలిపారు.

**ప్రత్యేక పరిస్థితులు: చంద్రబాబు**

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నియామకానికి సంబంధించిన జీవో జారీకి ముందు సీనియర్ ఐఏఎస్ అధికారులు సాయిప్రసాద్, విజయానంద్‌లతో ఉండవల్లిలోని తన నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. ఇద్దరూ సీనియర్లే అయినప్పటికీ ప్రత్యేక పరిస్థితుల్లో విజయానంద్‌కు సీఎస‌గా అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. ఇద్దరూ రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సీనియర్ ఐఏఎసల సహాయ, సహకారాలు ప్రభుత్వానికి చాలా అవసరమని వివరించారు.

# తండ్రీకొడుకులు ఇద్దరినీ ఇరికించేందుకే హరీశ్ సిట్ కోరారు: మంత్రి కోమటిరెడ్డి

మామ, బావమరిదిపై కోపంతో హరీశ్ రావు విచారణ కోరారన్న మంత్రి సీఎం విచారణకు ఆదేశించారని వెల్లడి



**ఒకరో, ఇద్దరో జైలుకు వెళతారని వ్యాఖ్యలు**

ఓఆర్ఆర్ టోల్ లీజు అంశంలో కేసీఆర్, కేటీఆర్ లను ఇరికించేందుకే హరీశ్ రావు అసెంబ్లీలో సిట్ కోరారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్యానించారు. మామ మీద కోపంతోనూ, బావమరిది మీద కోపంతోనో హరీశ్ రావు విచారణ కోరారని, సీఎం విచారణకు ఆదేశించారని వివరించారు. ఓఆర్ఆర్ అమ్ముకున్న వాళ్లపై విచారణకు జరుగుతుందని వెల్లడించారు. ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం ఓఆర్ఆర్ ను రూ.7 వేల కోట్లకు అమ్ముకుందని ఆరోపించారు. ఇప్పటికే ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసు నడుస్తోందని... ఇందులో ఒకరో, ఇద్దరో జైలుకు వెళతారని, ఓఆర్ఆర్ వ్యవహారంలోనూ జైలుకెళ్లడం ఖాయమని అన్నారు.

# అనంతరాజుపేట ఉద్యానవనంలో రోజుకో అవినీతి బాగోతం




బొలెరో వాహనాన్ని ప్రిన్సిపాల్ ఇంటి దగ్గరే ఉంచుకునే వారు అంతేగాక ప్రిన్సిపాల్ మరియు ఆ ఎంటమాలాజి ప్రొఫెసర్ తమ వ్యక్తిగత పనులకు కూడా కళాశాల వాహనాన్ని ఉపయోగించుకునేవారని తెలిసింది, రికార్డుపరంగా మైలేజి సర్దుబాటు చేయడానికి ప్రిన్సిపాల్, ఎంటమాలాజి ప్రొఫెసర్ తో పాటు ప్రయాణించిన బోధనా సిబ్బంది రోజుకు ఒకరి చొప్పున క్షేత్రస్థాయి సర్వేకు లోకల్ ట్రిప్ అంటూ వెహికల్ లాగ్ బుక్కులో అసత్యాలు రాశారు. వాహనం లాగ్ బుక్ ప్రకారం, టూర్ ప్రోగ్రామ్‌లు అప్రూవల్ కాలేదు టి ఏ బిల్లులు క్లెయిమ్ చేయలేదని తెలిసింది. ఆ కాలానికి సంబంధించిన వెహికల్ లాగ్ బుక్ కూడా ద్వాంసం చేసారని తెలిసిందిచేసేది అటెండర్ ఉద్యోగమైన అప్పట్లో ప్రిన్సిపాల్ కు తాను చెప్పిందే వేదమంటూ ఇతర ఉద్యోగులను ఇబ్బంది పెట్టేవిధంగా ప్రవర్తించేవాడని అప్పటి ప్రిన్సిపాల్ తర్వాత రిజిస్ట్రార్ అవ్వడంతో ఆ అటెండర్ను అదుపుచెయ్యడం ఎవ్వరివల్లా అవ్వలేదని కళాశాలకు అధికార పార్టీ నాయకులు విశ్వావిద్యాలయం బోర్డు మెంబర్ బంధువులు వచ్చినా ప్రిన్సిపాల్ తో వాళ్ళను మాట్లాడనివ్వకుండా మధ్యలో కల్పించుకుని మాట్లాడేవాడని తనే ప్రిన్సిపాల్ అన్నట్లు ప్రవర్తించేవాడని అనేకమంది నాయకులు కూడా ఆరోపిస్తున్నారు. తన కుమారుడితో సహా అనేకమంది బంధువులను కళాశాలలో కాంట్రాక్టు ఉద్యోగులుగా నియమించుకున్నాడని ఆరోపిస్తున్నారు. ఇప్పటికీ ఆ అటెండర్ రోజు విధులకు హాజరు కాకుండా బయట ప్రాంతాలకు తిరుగుతూ అప్పుడప్పుడు వచ్చి సంతకాలన్నీ పెడుతున్నాడని కావాలంటే బయోమెట్రిక్ అటెండెన్స్ పరిశీలించాలని అనేకమంది కోరుతున్నారు. అతను విధులకు హాజరు కాకపోయినా సంతకాలు పెట్టించి జీతం చెల్లిస్తున్నారని ఉద్యోగులు ఆరోపిస్తున్నారని సెలవులు లేకపోయినా ప్రస్తుతం సెలవు మార్క్ వేసి తర్వాత సంతకాలు పెట్టిస్తున్నారని తోటి ఉద్యోగులు కొందరు ఆరోపిస్తున్నారు. ప్రస్తుత ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ప్రిన్సిపాల్ గా ఉన్నప్పుడు సెలవులు లేకపోయినా అటెండెన్స్ రిజిస్టర్లో క్యాజువల్ లీవ్ మార్క్ చెయ్యడాన్ని గమనించవచ్చని ఉద్యోగులు చెబుతున్నారు. ఇలాంటి ఉద్యోగులను వెంటనే సస్పెండ్ చెయ్యాలని ఉద్యోగులు కోరున్నారు.

# ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్ల బలవన్మరణం

## అప్పుల బాధతో ఒకరు, తనను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని మరొకరు

## ఉమ్మడి మెదక్ జిల్లాలో కలకలం



సిద్దిపేటకమాన్/ కొల్చారం (నర్సాపూర్): ఉమ్మడి మెదక్ జిల్లాలో ఆదివారం ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది. సిద్దిపేట పట్టణంలో అప్పుల బాధ భరించలేక ఒకరు, మెదక్ జిల్లా కొల్చారం మండలంలో తనను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని మనస్తాపానికి గురై మరొకరు ఉరేసుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేటకు చెందిన బండారి బాలకృష్ణ (34).. భార్య మానస, ఇద్దరు కుమారులతో కలసి సిద్దిపేట పట్టణం కాళ్లకుంట కాలనీలో నివాసం ఉంటున్నారు. బాలకృష్ణ రాజన్న సిరిసిల్ల జిల్లా 17వ బెటాలియన్‌లో హెడ్ కానిస్టేబుల్ ఆర్మర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రతి రోజూ సిద్దిపేట నుంచి విధులకు వెళ్లి వస్తుంటారు. కాగా, బాలకృష్ణ ఫోనిక్స్ అనే ఓప్రైవేటు కంపెనీలో ఫోన్ పే, గూగుల్ పే, నెఫ్ట్ ద్వారా పలు విడతలుగా సుమారు రూ.25 లక్షలు పెట్టుబడిగా పెట్టారు. ఈ క్రమంలో చాలా అప్పులు చేశారు. అయితే పెట్టుబడులపై ఆశించిన ఆదాయం రాకపోవడంతో అప్పులు తీర్చే మార్గం లేక ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఇదే విషయాన్ని భార్యతో చెప్పి శనివారం రాత్రి ఎలుకల మందు కలిపిన టీని ఇద్దరు పిల్లలకు తాగించి, భార్యాభర్తలు కూడా తాగారు. ఆదివారం తెల్లవారుజామున మేలుకున్న బాలకృష్ణ లేచి చూడగా అందరూ స్పృహలోనే ఉన్నారు. ఇది గుర్తించి అతడు పక్క గదిలోకి వెళ్లి ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు బాలకృష్ణ భార్య మానస, ఇద్దరు కుమారులను సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తర్వాత మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. మృతుడు రాసిన సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టౌన్ సీఐ వాసుదేవరావు తెలిపారు.

**బ్లాక్ మెయిల్ చేస్తున్నారని..**

మరో ఘటనలో మెదక్ జిల్లా కొల్చారం పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కాటూరి సాయికుమార్ (55) బలవన్మరణానికి పాల్పడ్డారు. ఎస్ఐ మహమ్మద్ గౌస్ కథనం ప్రకారం.. హెడ్ కానిస్టేబుల్ సాయికుమార్ భార్య శైలజ, ఇద్దరు కుమార్తెలతో కలసి నర్సాపూర్‌లో ఉంటున్నారు. రోజూ అక్కడి నుంచే డ్యూటీకి వచ్చి వెళ్తుంటారు. శనివారం మధ్యాహ్నం కొల్చారం స్టేషన్‌కు డ్యూటీకి వచ్చారు. రాత్రి క్వార్టర్ రూమ్‌లో ఉన్నారు. ఆదివారం ఉదయం భార్య శైలజకు ఫోన్ చేసి, 'నేను చనిపోతున్నాను. నన్ను కొందరు బ్లాక్ మెయిల్ చేస్తున్నారు'అని చెప్పి స్టేషన్ ఆవరణలోని చెట్టుకు ఉరేసుకొన్నారు. విషయం తెలుసుకున్న మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు

**తీవ్రంగా వేధించారు: మృతుడి భార్య శైలజ**

కొంతకాలంగా నర్సాపూర్‌లోని ఓ మహిళతో సాయికుమార్ తరచూ ఫోన్‌లో మాట్లాడేవారని ఆయన భార్య శైలజ తెలిపారు. ఇది తెలిసిన ఆ మహిళ భర్త.. వివాహేతర సంబంధం అంటగట్టడంతోపాటు కేసు పెడతానంటూ వేధించేవాడని పేర్కొన్నారు. అంతటితో ఆగకుండా అతడి అల్లుడితో కలసి చంపుతామంటూ తరచూ బెదిరించేవారని పేర్కొంది. తన భర్త మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె ఫిర్యాదు చేశారు.

# మత్తుమందు దొరకని రాష్ట్రంగా తెలంగాణ

## 9.87% పెరిగిన క్రైమ్.. రికవరీలు అద్భుతం
## పక్కా వ్యూహంతో సైబర్ నేరాలకు అడ్డుకట్ట
## సొత్తును వెనక్కు తేవడంలో రాష్ట్రం టాప్
## ఫోన్ ట్యాప్ కేసులో ఇంటర్‌పోల్ సాయం
## 'సంధ్య థియేటర్'పై విచారణ సాగుతోంది
## వార్షిక నివేదిక విడుదలలో డీజీపీ జితేందర్

హైదరాబాద్, డిసెంబరు 29 : "తెలంగాణలో డ్రగ్స్ అమ్మాలన్నా.. కొనాలన్నా భయపడేలా.. పట్టుబడితే శిక్ష తప్పదనేలా చర్యలు తీసుకుంటున్నాం. డ్రగ్స్ రహితంగా.. మత్తుమందు దొరకని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నాం" అని డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు. ఈ ఏడాది మొత్తం 1,942 డ్రగ్స్ కేసుల్లో 4,682 మందిని అరెస్టు చేశామని, రూ.142.95 కోట్ల విలువైన మత్తుపదార్థాలను సీజ్ చేశామని గుర్తుచేశారు. ఈ కేసుల్లో నిందితులకు చెందిన రూ.55.8 కోట్ల ఆస్తులను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆదివారం ఆయన రాష్ట్ర వార్షిక నేర నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. మావోయిస్టుల కట్టడికి, సైబర్ నేరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. "సైబర్ నేరాల్లో డబ్బు పోగొట్టుకున్న వారికి రూ.180 కోట్ల మేర తిరిగి ఇప్పించాం. ఈ ఏడాది సైబర్ నేరాలకు సంబంధించి 25,184 ఫిర్యాదులు వచ్చాయి. గత ఏడాది(17,571 ఫిర్యాదులు)తో పోలిస్తే.. సైబర్ నేరాల్లో 25.18% పెరుగుదల ఉంది. సైబర్ నేరాల్లో రికవరికీ సంబంధించి దేశంలోనే తెలంగాణ టాప్‌లో ఉంది" అని వ్యాఖ్యానించారు. మొత్తమ్మీద ఈ ఏడాది నేరాల్లో 9.87% పెరుగుదల ఉందన్నారు. "గత ఏడాది మొత్తం 2,13,121 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది వాటి సంఖ్య 2,34,158గా ఉంది. వీటిల్లో 1,55,639 కేసులను నవంబరు నెలాఖరులోగా పరిష్కరించాం. ప్రాసిక్యూషన్, పోలీసు శాఖ కలిసి పనిచేయడం వల్ల చాలా కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చేయడం సాధ్యమైంది. వీటిల్లో మూడు మరణ శిక్షలు, 215 జీవిత ఖైదు శిక్షలున్నాయి. శిక్షలు పడ్డ వారిలో 35 మంది రౌడీషీటర్లున్నారు" అని వివరించారు.

**మహిళలపై నేరాలు**

మహిళలపై నేరాలు స్వల్పంగా పెరిగాయని డీజీపీ చెప్పారు. గత ఏడాది 19,013 కేసులు నమోదవ్వగా.. ఈ ఏడాది వాటి సంఖ్య 19,922కు పెరిగిందన్నారు. రాష్ట్రంలో మిస్సింగ్ కేసుల్లో 1% మేర తగ్గుదల నమోదైందని వివరించారు. "రాష్ట్రంలో పనిచేస్తున్న 27 భరోసా కేంద్రాలు గృహహింస, వరకట్న వేధింపులు, అత్యాచారం కేసుల్లో బాధితులకు అండగా ఉంటున్నాయి. ఈ ఏడాది షీటీమ్స్‌కు 10,862 ఫిర్యాదులు రాగా.. వాటిపై 830 కేసులు నమోదు చేశాం. మిగతా వాటిల్లో 3,329 పెటీ కేసులు. ఇతర కేసులను కౌన్సెలింగ్ ద్వారా పరిష్కరించాం. భరోసా కేంద్రాలకు 2,964 ఫిర్యాదులు వచ్చాయి. వీటిల్లో 1,974 పోక్సో కేసులు కాగా.. 574 అత్యాచారాలు, 436 ఇతర వేధింపులకు సంబంధించిన కేసులున్నాయి" అని వెల్లడించారు. రేప్, పోక్సో కేసులకు సంబం?ధించి బాధితులకు ప్రభుత్వం రూ.5.42కోట్ల మేర నష్టపరిహారం ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు.

**రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం**

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గాయని జితేందర్ తెలిపారు. "గత ఏడాది 23,491 రోడ్డు ప్రమాద కేసులు నమోదవ్వగా.. ఈ వాటి సంఖ్య 20,702కు తగ్గాయి. రోడ్డు ప్రమాదాల్లో మరణాలు కూడా 1.49% మేర తగ్గాయి. గత ఏడాది జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 6,640మంది మరణించగా, ఈ ఏడాది 6,541మంది మరణాలు నమోదయ్యాయి. అత్యంత ఘోరమైన ప్రమాదాలు 2,336 నుంచి 1,018కి తగ్గాయి" అని వివరించారు. రోడ్డు ప్రమాదాల బ్లాక్‌స్పాట్లను ఎప్పటికప్పుడు గుర్తించి, ఇంజనీరింగ్ నిపుణులతో చర్చించి, తగు చర్యలు తీసుకోవడం ప్రమాదాల్లో తగ్గుదల సాధ్యమైందన్నారు. డీజీపీ వెల్లడించిన మరిన్ని ముఖ్యాంశాలు..

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇంటర్‌పోల్ సాయం తీసుకుంటున్నట్లు డీజీపీ పేర్కొన్నారు. విదేశాల్లో తలదాచుకుంటున్న ప్రభాకర్‌రావు, శ్రవణ్‌కుమార్‌లను రప్పించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. సంధ్య థియేటర్ ఘటనపై విచారణ కొనసాగుతోందని, కోర్టు పరిధిలోని అంశం కావడంతో దీనిపై మాట్లాడలేనని స్పష్టంచేశారు. బౌన్సర్లపై వచ్చిన ప్రతి ఫిర్యాదుపై కేసు నమోదు చేశామని, తేడా వస్తే వదిలేది లేదన్నారు. మొట్ట మొదటి డిజిటల్ ఎఫ్ఐఆర్ నమోదు చేసిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో(సీఎసబీ), తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో(టీ-న్యాబ్)ను మరింత పటిష్ఠం చేస్తున్నాం. ప్రొవిజన్ మరియు లాజిస్టిక్ విభాగం ద్వారా పాత వాహనాలు, తుక్కు సామగ్రి అమ్మకం ద్వారా రూ.9.49 కోట్లను ప్రభుత్వానికి డిపాజిట్ చేశామన్నారు. రాష్ట్రంలో 53,651 సీసీ కెమెరాలు పోలీసు ఠాణాల్లో ఉన్నాయని.. 11,64,645 సీసీ కెమెరాలు కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా అనుసంధానమై ఉన్నాయని చెప్పారు. సగం ఠాణాల్లో సీసీ కెమెరాలు లేవని 'ఆంధ్రజ్యోతి' అడిగి ప్రశ్నకు బదులిస్తూ.. దశల వారీగా అన్ని పోలీసస్టేషన్లలో వాటిని ఏర్పాటు చేస్తామన్నారు. పని ఒత్తిడి, వివిధ కారణాలతో పోలీసు సిబ్బంది ఆత్మహత్యలు నమోదయ్యాయని, వీటిని నివారించేందుకు ప్రతి జిల్లా ఎస్పీ కార్యాలయంలో కౌన్సెలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

ఎప్పటికప్పుడు పోలీసు శాఖలో రిక్రూట్‌మెంట్లు జరుపుతున్నామని.. ఈ ఏడాది 13 వేల మంది కొత్త కానిస్టేబుళ్లు నియమితులయ్యారని డీజీపీ వివరించారు. వీరిలో 30% మహిళలేనని తెలిపారు. డయల్ 100, 112 సమర్థంగా పనిచేస్తున్నాయని, ఫిర్యాదు వచ్చిన 10 నిమిషాల్లో పోలీసులు సంఘటనాస్థలికి వెళ్తున్నారని వివరించారు.

**పిల్లల రక్షణకు హ్యాండ్ బుక్**

డిజిటల్ యుగంలో చిన్నారులు సైతం స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్‌లను వాడుతున్నారు. ఇంటర్నెట్‌ను సర్ఫ్ చేయగలుగుతున్నారు. ఈ నేపథ్యంలో పిల్లల భద్రతకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో(సీఎసబీ) రూపొందించిన హ్యాండ్ బుక్‌ను డీజీపీ విడుదల చేశారు. స్మార్ట్ ఫోన్లను పిల్లలు ఎంత సేపు వాడవచ్చు? ఏయే యాప్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలి? పేరంటల్ కంట్రోల్ ఎలా? తదితర అంశాలపై సైబర్ సెక్యూరిటీ నిపుణులు అందజేసిన సూచనలను హ్యాండ్ బుక్‌లో పొందుపరిచినట్లు డీజీపీ వివరించారు.

**చలానాలు మా లక్ష్యం కాదు**

ట్రాఫిక్ చలాన్ల ద్వారా రూ. 100 కోట్లు లేదా రూ.200 కోట్లను ప్రభుత్వానికి ఇవ్వడం తమ లక్ష్యం కాదని డీజీపీ స్పష్టం చేశారు. రహదారి భద్రత, ప్రయాణికుల ప్రాణాలను కాపాడడం తమ విధి అని వివరించారు. 2014కు ముందు 4% మంది వాహనదారులే హెల్మెట్ ధరించేవారని, ఇప్పుడు వారి శాతం 80కి పెరిగిందన్నారు. రోజూ 3,500 కొత్త వాహనాలు రోడ్డెక్కుతున్నాయని, వీటిల్లో ఒక్క హైదరాబాద్‌లోనే 2 వేలకు పైగా ఉంటాయన్నారు.

# బొబ్బిలి సత్యనారాయణ ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదు పై స్పందించిన జిల్లా రవాణా శాఖ అధికారులు

**కొడపత్రి శ్రీనివాస్ ఆటో సీజ్ ,ఆటో పై 12150 రూపాయల అపరాధ రుసుము వసూలు , చట్ట విరుద్ధంగా ఆటోలో బిగించిన సీట్లను తొలగింపు**



జనసముద్రం న్యూస్ : డిసెంబర్ 29 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)

పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో కొడపత్రి శ్రీనివాస్ అనే ఆటో డ్రైవర్ టిఎస్ 22 టి 0545 అను నెంబర్ గల ఆటోను రాఘవపూర్ నుంచి పెద్దపల్లికి పెద్దపల్లి నుంచి రాఘవపూర్ కు స్కూల్ పిల్లలను , ప్రయాణికులను చేరవేస్తూ ఆటో నడుపుతున్నాడు. కానీ ఆ ఆటో మధ్యలో చెక్క పట్టి పెట్టి డ్రైవర్ సీట్ కు ఇరువైపులా చెక్క పట్టిలు ఏర్పాటు చేసి స్కూల్ పిల్లలను తీసుకెళ్లే సమయంలో ఆటోలో 22 మంది స్కూల్ పిల్లలను కూర్చోపెట్టి తీసుకువెళ్తాడు. అలాగే ప్రయాణికులను తీసుకువెళ్లే సమయంలో 12 నుంచి 15 మందిని తీసుకువెళ్తాడు. ఇలా తాను నడిపే ఆటోలో పరిమితికి మించి స్కూల్ పిల్లలను , ప్రయాణికులను ఆటోలో ఎక్కించి నడుపుతున్నాడని రాఘవపూర్ గ్రామం నుంచి పెద్దపల్లి కి వెళ్ళే రాజీవ్ రహదారి అనేది జిల్లా కేంద్ర మార్గం ఉండటం వలన ఎక్కువ వాహనాల రాకపోకలు జరుగుతున్నాయని కొడపత్రి శ్రీనివాస్ అనే ఆటో డ్రైవర్ పరిమితి మించి ఆటోలో స్కూల్ పిల్లలను , ప్రయాణికులను రవాణా చేయడం వలన అనుకోకుండా రాజీవ్ రహదారిపై జరిగే ప్రమాదాలు వలన ప్రాణ నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఇట్టి ఆటో డ్రైవర్ పై ఆటో పై విచారణ జరిపి వాహనాలు చట్టం నియమ నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స.హ. చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ తేదీ : 25 నవంబర్ 2024 సోమవారం రోజున పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అట్టి ఫిర్యాదు కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా రవాణా కార్యాలయం పంపించడంతో స్పందించిన జిల్లా రవాణా శాఖ అధికారులు వెంటనే స్పందించి అట్టి జిల్లా రవాణా శాఖ వాహన అధికారులకు వాహనం నెంబర్ టీఎస్ 22 టి 0545 (ఆటో) దొంగ చాటుగా తిరుగుచున్న వాహనంపై 16 రోజులుగా ప్రత్యేక దృష్టి పెట్టి రవాణా శాఖ తనిఖీ అధికారులు అట్టి ఆటోను సీజ్ చేసి 12150 రూపాయలు అపరాధ రుసుముగా వసూలు చేశారు. అంతే కాకుండా ఆటోలో చట్టవిరుద్ధంగా బిగించిన సీట్లను కూడా తొలగించారు.

# బీబీనగర్ మండలంలో నిర్మాణమైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పేదలకు ఇవ్వాలి

**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలి**

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ్మా డిమాండ్**




యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలంలో బీబీనగర్,కొండమడుగు,చిన్న రావులపల్లి గ్రామాలలో గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పేదలకు ఇవ్వాలని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేసిన అనంతరం గ్రామ సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ్మా డిమాండ్ చేశారు.ఆదివారం రోజున బీబీనగర్ లో పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ ఉమర్ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీల ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేయడం వల్ల నిజమైన పేదలకు న్యాయం జరగదనే అనుమానం ప్రజల్లో ఉన్నదని,దాన్ని నివృత్తి చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించాలని అన్నారు.ఎలాంటి షరతులు లేకుండా పెండింగ్ లో ఉన్న రెండు లక్షల రైతు రుణమాఫీని వెంటనే అమలు చేయాలన్నారు.రైతు భరోసా కింద ప్రభుత్వం చెప్పిన విధంగా రైతులకు,కౌలు రైతులకు,వ్యవసాయ కార్మికులకు డబ్బులను వారి వారి ఖాతాలో జమ చేయాలన్నారు.బీబీనగర్ గ్రామపంచాయతీ పరిధిలో సొంత ఇల్లు నిర్మాణం చేసుకొని ఇంటి ఆస్తి పన్ను చెల్లించినప్పటికీ అట్టి వివరాలను ఏళ్ల తరబడిగా ఆన్లైన్లో నమోదు చేయకుండా,ఇప్పటికీ ఆఫ్ లైన్ లోనే కొనసాగించడం చూస్తుంటే అనేక అనుమానాలకు తావిచ్చే విధంగా పంచాయతీరాజ్ అధికారులు వ్యవహరిస్తున్నార న్నారు .వెంటనే వాటి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు.నమోదు చేయకపోతే తొందర్లోనే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు .వరంగల్ టు హైద రాబాద్ హైవే పై ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేకపోవడంతో నిత్యం అనేక ప్రమాదాలు జరుగుతు న్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు.తక్షణమే ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మా ణం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి,మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,నాయకులు ఓవల్ దాస్ సతీష్,బాలబోయిన జంగయ్య,బండారు శ్రావణ్,మంద కిరణ్,మేకల బాబు,మాదారం శివకుమార్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ దృక్పథం సామాజిక న్యాయం - డప్పోళ్ల రమేష్, ప్రముఖ కవి, రచయిత

**రాష్ట్ర కోఆర్డినేటర్ మరియు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి**



కంగ్టి ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 29నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలో తడ్కల్ క్లస్టర్ కేంద్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోరుతూ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు పిబ్రవరి 3న హైదరాబాదులో జరుపతలపెట్టిన 'వెయ్యి గొంతులు – లక్ష డప్పులు' మహా కళా ప్రదర్శనను విజయవంతం చేయాలని' ఏర్పాటు చేసిన కార్యక్రమానికి 'వెయ్యి గొంతులు – లక్ష డప్పులు' కార్యక్రమ రాష్ట్ర కోఆర్డినేటర్ మరియు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి డప్పోల్ల రమేష్ మాదిగ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ గ్రామాల డప్పు కళాకారులు డప్పు సప్పులతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడే కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో డప్పోల్ల రమేష్ మాట్లాడుతూ రిజర్వేషన్ల వర్గీకరణే దళితుల ఐక్యతకు మార్గం వేస్తుందన్నారు. వర్గీకరణ లేని ఐక్యత అసాధ్యం అని అన్నారు. గత ముప్పై సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వర్గీకరణ ఉద్యమం ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని సుప్రీంకోర్టు తీర్పు ద్వారా విజయాన్ని సాధించిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వర్గీకరణ అమలుకు చర్యలు చేపట్టాలని కోరారు. వెయ్యి మంది కళాకారులు లక్ష మంది డప్పు కళాకారులు ఫిబ్రవరి 3న హైదరాబాద్ నడిఒడ్డులో మహాకళా ప్రదర్శన నిర్వహిస్తామని అన్నారు ప్రతి గ్రామం నుండి ప్రతి ఇంటి నుండి డప్పు భుజాన వేసుకొని వచ్చి మహా ప్రదర్శన విజయవంతం చేయాలని కోరారు.ప్రముఖ కవి అమృత్ బండారి, నారాయణఖేడ్ నియోజకవర్గం ఎంఆర్పిఎస్ కన్వీనర్ అలిగే జీవన్ మాదిగ, జర్నలిస్టు ఫోరం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ మాదిగ, సంగారెడ్డి జిల్లా కళానాయకుడు సంఘల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ, గౌడ్ గామా మాణిక్ మాదిగ, తడకల్ క్లస్టర్ అధ్యక్షులు లాల్ కుమార్ మాదిగ ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల అంజయ్య, ప్రధాన కార్యదర్శి యాదయ్య, సహాయ కార్యదర్శి చిలుకా గంగారాం వివిధ గ్రామాల డప్పు కళాకారులు పాల్గొని జయప్రదం చేశారు.



# భువనగిరిలో ఇస్కాన్ టెంపుల్ 2005 క్యాలెండర్ ఆవిష్కరణ



జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి :–ం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక కిసాన్ నగర్ లో ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నహరే రామ .... హరే కృష్ణ ఇస్కాన్ టెంపుల్ లో గత మూడు సంవత్సరాల నుండి సిద్ధి దాస్ ప్రభూజీ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం మరియు బుధవారం రోజున భక్తులకు భగవత్ గీతా శ్లోకాలు, రామాయణ పారాయణం, కిర్తనలు, ప్రవచనాలు, ప్రత్యేక స్వామివారికి నైవేద్యం నివేదన, హారతి అన్న ప్రసాద వితరణాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా ఆదివారం రోజున ఆలయంలో రోజువారి కార్యక్రమాల అనంతరం హరే రామ హరే కృష్ణ ఇస్కాన్ టెంపుల్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను సిద్ధి దాస్ ప్రభు ఆవిష్కరించి భక్తులకు క్యాలెండర్లను పంపిణీ చేసి నూతనచేసి నూతన సంవత్సర అడ్వాన్స్ గా నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే శ్రీ విశ్వ వసు నామ సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలకు అందుకోవాలని, జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించడానికి కృష్ణ భగవాన్, మరియు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బాదం ప్రకాష్, మాధవరెడ్డి, నంగునూరి విజయ్ కుమార్, గోపరాజు సాయి ప్రశాంత్, శ్రీనివాస్, రవిందర్, నారాయణ, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి

**నూతన సంవత్సర వేడుకలు అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో చేసుకొని ఒక చక్కటి సాంప్రదాయానికి నాంది పలకాలి**

**మునగాల మండల ఎస్సై ప్రవీణ్ కుమార్**



( మునగాల ప్రతినిధి జన సముద్రం న్యూస్,) నూతన సంవత్సర వేడుకలు అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో చేసుకొని ఒక చక్కటి సాంప్రదాయానికి నాంది పలకాలని ఎస్సై ప్రవీణ్ కుమార్ మునగాల మండల ప్రజలను కోరారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న అర్ధ రాత్రి ప్రజలు ఆనందోత్సాహాలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఉండడం మనం గమనిస్తున్నామని, ఈ క్రమంలో తీపి జ్ఞాపికగా ఉండవలసిన నూతన సంవత్సర వేడుకలు శతి మించితే చేదు జ్ఞాపకంగా జీవితాంతం మిగిలిపోయిన సందర్భాలు ప్రకటనలో పేర్కొన్నారు. అందుకే ఈ సంవత్సరం నూతన సంవత్సర వేడుకలు శతి మించకుండా పోలీసుల సూచనలు తప్పకుండా పాటించ వలసిందిగా సూచించారు. నూతన సంవత్సర వేడుకలను ప్రజలు తమ కుటుంబ సభ్యుల సమక్షంలో ఇంటివద్దనే ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు.తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ఇంట్లో తమతో వేడుకలు జరుపుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యువకులు తమ తల్లిదండ్రులతో, మిత్రులతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటామని, బయటకు వెళ్లి మిత్రుల గదుల్లో మద్యం సేవించి అర్ధరాత్రి దాటిన తర్వాత మోటార్ సైకిల్‌లను మితిమీరిన వేగంతో నడిపి ప్రమాదాల బారన పడిన సంఘటనలు గతంలో మనకు తెలుసునని, తమ కొడుకు ఇంటికి వస్తాడని ఎదురు చూసే తల్లిదండ్రులకు కడుపు శోకం మిగిలే అవకాశం ఉందని, కావున యువకులు ఎవరు కూడా అర్ధరాత్రి దాటిన తర్వాత మద్యం సేవించి వాహనాలు నడిపే ప్రయత్నం చేయ రాదని పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకలు జరుపుకొనుటకు ఎక్కడ కూడా ఎటువంటి ప్రత్యేక కార్యక్రమాలకు అనుమతి లేదని, శబ్దకాలుష్యముకు కారణమయ్యే డీజేలు మొదలైన వాటిని వినియోగించరాదని పేర్కొన్నారు.



# శ్రీరాములు కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

వెల్దండ,డిసెంబర్,(జనసముద్రం న్యూస్)

వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన మెట్రో దినపత్రిక రిపోర్టర్ శ్రీరాములు అనారోగ్యంతో ఇటీవలే మరణించారు.ఈ విష యం తెలుసుకున్న వెల్దండ జెడ్పిహెచ్ఎస్ పాఠ శాలలో కలిసి చదువుకున్న స్నేహితులు ఆది వారం శ్రీరాములు కుటుంబాన్ని పరామర్శిం చి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంత రం 40 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శ్రీరాము లు కుటుంబ సభ్యులకు అందజేశారు.భవిష్య త్తులో ఏ ఆపద వచ్చిన అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్ర మంలో మట్ట చంద్రశేఖర్ గౌడ్ బిక్కుమాండ్ల శ్రీనివాసులు చిమ్ముల అల్వాల్ రెడ్డి తుంగ కుమార్ పందెం కృష్ణారెడ్డి గంగధారి మల్లేష్ బాలమణి సరిత నాగమణి వెంకటమ్మ పాల్గొన్నారు.



# జనసేన ముఖ్య కార్యకర్తల సమావేశము

తొర్రూర్ డివిజన్ జనసముద్రం న్యూస్ డిసెంబర్ –29పాలకుర్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశము యువతా మేలుకో జనసేన అధినేత ఆశయాలను ఎలుకో అనే అంశాన్ని ముందు పెడుతూ అన్ని గ్రామాల నుండి ఈరోజు తొర్రూరు పట్టణం లోని తిరుమల గార్డెన్ లో సమావేశం నిర్వహించుకోవడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి వెల్తురి నగేష్ గారు హాజరవడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వెల్తురి నగేష్ గారు మాట్లాడుతూ రానున్న రోజులలో జనసేన పార్టీ ని తెలంగాణ రాష్ట్రంలో మరియు పాలకుర్తి నియోజకవర్గం లో పార్టీని ముందుకు తీసుకెళ్లాలని మరియు రానున్నటువంటి స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయాలని కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది, అనంతరం జనసేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి వెల్తురి నగేష్ గారు చేతుల మీదగా 20 మంది కి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య సలహాదారులు పల్లెర్ల రమేష్ గారు ప్రస్తుతం లక్ష్మణ్ గారు వడ్లూరి రజినీకాంత్ గారు మరియు రేగురి సాయికిరణ్ గారు పెద్దవంగర మండల అధ్యక్షుడు దేశెట్టి వెంకటేష్ గారు తొర్రూరు మండల అధ్యక్షుడు కొండ్లె ఉమేష్ గారు పట్టణ అధ్యక్షుడు చింతల మధుగారు పట్టణ ఉపాధ్యక్షుడు ఓరుగంటి ప్రవీణ్ జక్కుల శంకర్ గట్ల సతీష్ గద్దల అశోక్ ఈదురు పరశురాములు సునీల్, శోభన్, భాస్కర్ మరియు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది



# దొడ్డు కొమరయ్య విగ్రవిష్కరణ

# పాల్గొన్న టిఆర్ఎస్ మాజీ ఎంపీ క్యామ మల్లేష్

యాదాద్రి భువనగిరి జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి :

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని మల్లారెడ్డిగూడెం గ్రామంలో గ్రామ కురుమ సంగం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దొడ్డి కొమురయ్య గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న భువనగిరి పార్లిమెంట్ భిఆం ˉఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ క్యామ మల్లేష్ ఈ కార్యక్రమం లో మాజి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ ,మాజి పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ మరియు రాష్ట్ర కురుమ సంగం నాయకులు, గ్రామ కురుమ సంగం నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...



# కూర లక్ష్మయ్య గారి వర్ధంతి

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బెడ్లు పండ్లు పంపిణీ

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి :యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక భువనగిరి పట్టణంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు,మాజీ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ కీ"శే కూర లక్ష్మయ్య గారి వర్ధంతి సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జిల్లా ఏరియా ఆసుపత్రిలో కూర లక్ష్మయ్య వారి చిత్ర పటానికి నివారులు అర్పించి రోగులకు పండ్లు మరియు బ్రేడ్ పంపిణీ చేసి వారి సేవాలను కొనియడడం జరిగింది ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు. గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ. పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్. పొత్నాక్ ప్రమోద్ కుమార్. తాంగ్గెళ్లపల్లి రవి కుమార్.బర్రె జహంగీర్.రాములు. శెట్టి బాలయ్య. సోమయ్య. పిట్టల బాలరాజ్. యాదగిరి. శ్రీనివాస్.కొత్త బాలరాజు.వెంకట్ రమణ.ఆదినారాయణ.అక్తర్.సోమా రవీందర్. బాలయ్య. బాలరాజు. రఘుబాబు. అభిద్. సాయి.హమీద్.తదితరులు పాల్గున్నారు.

## సాగునీటితో ఆనందంలో రైతులు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి కృతజ్ఞతలు బి చిక్కుల వెంకటేశం



జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి :

భువనగిరి ప్రాంత రైతుల కష్టాలు తీర్చేందుకు కంకణ బద్ధులైన భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం కృతజ్ఞతలు తెలిపారు రైతులకు సాగునీటిని అందించేందుకు తీవ్ర కృషి చేస్తూ మల్లన్న సాగర్ నుండి ఉన్న అడ్డంకులను తొలగించి రైతులను ఒప్పించి సాగునీటి కాలువలను పూర్తి చేస్తు తక్షణమే సాగునీటిని అందించేందుకు ఆలేరు ప్రాంతం తో పాటు భువనగిరి నియోజకవర్గం వడపర్తి మరియు హన్మాపురం అనంతరం తాజ్పూర్ భువనగిరి మరోవైపు బస్వాపురం రిజర్వాయర్ నుండి ముత్తిరెడ్డిగూడెం రాయగిరి జమ్మాపురం కూనూరు అదేవిధంగా మరోవైపు బునాది గాని కాల్వ మరియు పిల్లాయిపల్లి కాలువ ధర్మారెడ్డి పల్లి కాలువలకు 400కు పైగా కోట్ల రూపాయలను మంజూరు చేయించి కాలువలను పూర్తి చేయించే కార్యక్రమంలో నిమగ్నమైనందుకు భువనగిరి నియోజకవర్గ ప్రాంతం మొత్తము రైతులకు సాగునీరు అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చెయ్యాలని రైతుల కష్టాలు తీర్చాలని దృడ సంకల్పంతో తీవ్రంగా రైతుల కోసం పనిచేస్తున్న భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపడం జరిగింది సాగునీటి సమస్య తీర్చి రైతుల కళ్ళలో ఆనందం చూడాలని వేలాది ఎకరాలకు సాగునీటిని అందించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు రైతుల పట్ల చిత్తశుద్ధితో పనిచేయడం చాలా ఆనందంగా ఉందని భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.



## కొండపోచమ్మ నుండి వచ్చే జగదేకపూర్ కాలువ పైపులను పరిశీలించిన మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి :కొండపోచమ్మ నుండి వచ్చే జగ్దేవ్ పూర్ కాల్వ - యం తుర్కపల్లి కాల్వ తుర్కపల్లి మండలం పల్లెపాడు గ్రామం వద్ద ఆగి ఉన్న 5కి.మీ కాల్వ వద్ద జరుగుతున్న పనుల కోసం ఆదివారం కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే గారి ఆదేశానుసారం మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి బోనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ఫకీర్ కొండల్ రెడ్డి ఉడుత ధన కోటి మైనార్టీ సేల్ అధ్యక్షుడు షేక్ షానూర్ బాబా పైపులను తరలించడం జరిగింది పనులు పూర్థి అయితే రుస్తాపూర్, పెద్దతండా, వడపర్తి, అనంతారం, తాజ్ పూర్, హన్మపురం, భువనగిరి చెరువులు వడపర్తి కత్వ నుండి భువనగిరి మండలంలోని గ్రామాలకు మరియు బీబినగర్ చెరువు నిండి రైతులకు నీరు అందించే విధంగా కృషి చేస్తున్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.



## మాజీ ప్రధాని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి:-భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందడం పట్ల స్థానిక మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది ఆదివారం రోజున స్థానిక ప్రధాన కూడలిలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నరేష్, జంగయ్య, బాల స్వామి, హరికృష్ణ, శంకర్, రాజు, శేఖర్, పరమేష్, వెంకటేష్ ,ముత్తమ్మ ,లక్ష్మమ్మ, బుచ్చమ్మ, శారద, నాగమ్మ, లలిత పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి ఎంపిక

చొప్పదండి(జనసముద్రం న్యూస్):రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు మండలంలోని ఆర్నకొండ అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి ఎంపికైనట్లుగా పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో జూనియర్ లెవెల్ లో 2024-25 సంవత్సరానికి జోనల్ లెవెల్ అబాకస్ పోటీ పరీక్షల్లో ఆర్నకొండ అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి బందర్ రోహిత్ అబాకస్ పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి విజేతగా నిలిచి రాష్ట్రస్థాయి అబాకస్ పోటీ పరీక్షలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన బందర్ రోహిత్ ను పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు ప్రిన్సిపాల్ తమ్మడి శ్రీమతి లు ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజన పథకం తీరును పరిశీలించనున్న అధికారులు

**జిల్లా యంత్రాంగం మొత్తం వారి వారికి కేటాయించిన హాస్టల్లో రాత్రి నిద్ర కార్యక్రమంలో పాల్గొననున్నారు**

**-జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ఉన్న 658 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని,సోమవారం రోజున ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకం అమలు తీరును,జిల్లా అధికారులు,జిల్లా ప్రత్యేక అధికారులు,మండల అధికారులు పరిశీలించను న్నారు.పాఠశాల లో మెనూ ప్రకారం విద్యార్థులకు వంట చేస్తున్న విధానాన్ని పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు.మంచినీరు,వంట పాత్రలు,పరిసర ప్రాంతాలు,నాణ్యత ప్రమాణాలు పాటించడం జరుగుతుందా లేదా అని జిల్లా స్పెషల్ అధికారులు,మండల అధికారులు పరిశీలించనున్నారు.మధ్యాహ్నం భోజనాన్ని పథకాన్ని పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు,కమిటీ పర్యవేక్షించడం జరుగుతుందా మరియు వండిన వంట ను రుచి చూసి విద్యార్థులకు వడ్డించడం జరుగుతుందా లేదా అని పరిశీ లించను న్నారు. ఈరోజు పరిశీలించగా,ఇంకా మిగిలి ఉన్న పాఠశాలలను 31వ తేదీన కూడా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం రెసిడెన్షియల్ స్కూల్స్,పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్,ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ,హాస్టల్లో చదువుతున్న పిల్లలకు,ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు హెల్త్ చెకప్ లు నిర్వహించడం జరుగుతుందని,డాక్టర్స్ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి,స్క్రీనింగ్ అనంతరం విద్యార్థులకు ఏమైనా పెద్ద అనారోగ్య సమస్యలు ఉంటే హాస్పటల్ కు రిఫర్ చేయడం జరుగుతుందన్నారు.విద్యార్థులకు చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.అనంతరం జిల్లాలో 85 హాస్టల్స్ లో రాత్రి నిద్రలో భాగంగా జిల్లా అధికారులు,ప్రత్యేక అధికారులు,మండల అధికారులు హాస్టల్ కు వెళ్లి రోజు వారి మెనూ చార్టును పరిశీలించి,మెనూ ప్రకారం వంట చేయటం జరుగుతుందా లేదా అని,వండుతున్న వంటశాల పరిశీలించి,నాణ్యతప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అని, పరిసరాలు శుభ్రంగా ఉన్నాయని లేవా,అని పరిశీలించనున్నారు.జిల్లా యంత్రాంగం మొత్తం వారి వారికి కేటాయించిన హాస్టల్స్ లలో రాత్రి నిద్ర కార్యక్రమంలో పాల్గొననున్నారని,జిల్లా కలెక్టర్, రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్,స్థానిక సంస్థల కలెక్టర్,జిల్లా స్థాయిలో ఉన్న అధికారులు ,ప్రత్యేక అధికారులు, మండల అధికారులు సోమవారం రోజు సాయంత్రం వారికి కేటాయించిన హాస్టల్స్ లో రాత్రి నిద్ర చేయడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

## నేషనల్ హైవే పైన అండర్ పాస్ నిర్మాణం కోసం నిర్వహిస్తున్న నిరసన దీక్షలను జయప్రదం చేయండి

### -సిపిఎం పిలుపు



యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి ప్రభుత్వ ఐటిఐ దగ్గర రామకృష్ణాపురం,పెంచికల్ పహాడ్ తో పాటు వివిధ గ్రామాలకు నేషనల్ హైవే దాటి వెళ్లడానికి ప్రభుత్వం వెంటనే అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని రేపు,ఎల్లుండి 30,31 తేదీలలో ప్రభుత్వ ఐటిఐ దగ్గర సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన దీక్షలో ఆయా గ్రామాలకు సంబంధించిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,మండల కమిటీ సభ్యులు సిలువేరి ఎల్లయ్య పిలుపునిచ్చినారు.ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో రేపు ఎల్లుండి జరిగే నిరసన దీక్షలను జయప్రదం చేయాలని రామకృష్ణాపురంలో కరపత్రాన్ని ప్రజలతో కలిసి ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2010 నుండి ఎప్పటి వరకు రోడ్డు దాటడానికి అండర్ పాస్ నిర్మాణం చేయకపోవడంతో పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయి వందలాది మంది వికలాంగులుగా మారారని ఆవేదన వెలిబుచ్చారు.మూడు మండలాలు 50 గ్రామాలకు పైగా వేలాదిమంది రోజు వివిధ పనుల రీత్యా విద్య వైద్యం ఉపాధి కోసం రోజు భువనగిరికి ఇతర ప్రాంతాలకు వచ్చిపోతున్న పరిస్థితులలో రోడ్డు దాటుతుంటె ప్రమాదాల గురై ప్రాణాలు కోల్పోతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వము ప్రజల ప్రాణాలు కాపాడడానికి అండర్ పాస్ నిర్మాణము చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ ప్రాంతం నుండి ఎన్నికైన పార్లమెంటు సభ్యులు దీనికి పూర్తి బాధ్యత తీసుకోవాలని రేపు ఎల్లుండి జరిగే నిరసన దీక్షలో రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని అంజయ్య,ఎల్లయ్య కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు బండ వెంకటేష్,వారాల సంతోష్ రెడ్డి,సుబ్బురు రవి,సుబ్బురు బీరప్ప,కొంతం బాలకృష్ణారెడ్డి,సిలువేరు బిక్షపతి,గోనెనరసింహ,భువనగిరి ఆంజనేయులు,చింతల శ్రీను,చింతల వెంకటేష్ పాల్గొన్నారు.

## ఎంపీడీవో పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి - మాజీ సర్పంచ్ నేతి వెంకటరమణ



కడప జన సముద్రం న్యూస్ డిసెంబర్ 29విధి నిర్వహణలో ఉన్న గాలివీడు ఎంపీడీవో పై దాడి చేసిన వైసీపీ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ నేతి వెంకటరమణ అన్నారు. వైసిపి నాయికుల చేతిలో గాయపడి రిమ్స్ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న ఎంపిడిఓ జవహర్ బాబును ఆదివారం ఉదయం మాజీ సర్పంచ్ నేతి వెంకటరమణ పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు అనంతరం మాజీ సర్పంచ్ నేతి వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేయడం మంచి పద్ధతి కాదన్నారు. వైసిపి నాయకులు గత ఐదు సంవత్సరాలుగా ప్రజలపై మరియు ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేయడం వారికి అలవాటుగా మారిందని ఇది ప్రజాస్వామ్యంలో మంచి పద్దతి కాదని తెలియజేశారు ఎంపీడీఓ జవహర్ బాబు ఎంతో సౌమ్యుడు రాజకీయాలతో సంబందంలేకుండా ప్రజలు ఏ అవసరం వచ్చి వారి దగ్గరకు పోయినను ఆప్యాయత గా గౌరవంగా పలకరిస్తూ విధినిర్వహణ లో ఒక బాధ్యతగా పనిచేసే వ్యక్తి అని గతంలో వారు వీరబల్లి eoprd గా కూడ పనిచేశారాని విధినిర్వహణ చాలా నిబద్ధత గా, రాజకీయాలకు అతీతంగా ప్రజలు అవసరాలు తీర్చే వారని విధినిర్వహణ పట్ల బాధ్యతగా పని చేసే ఒక దళిత సీనియర్ ఉద్యోగిని ఇబ్బంది పెట్టడం ప్రజాస్వామ్యంలో మంచిదికాదన్నారు. ఏన్డిఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అలాంటి దాడులకు వారు ఇప్పటికైనా పూర్తిగా స్వస్తి పలకాలన్నారు. చిన్న చిన్న సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోకుండా ప్రభుత్వ అధికారులపై దాడి చేయడం ఎవ్వరికీ మంచిది కాదన్నారు అధికారులపై ఇలాంటి దాడులు క్షమించరాని నేరమని ఏవరైన ప్రజాస్వామ్య బద్ధంగా నడుచుకోవలసిన అవసరం ఎంతైన ఉందని తెలియజేశారు.

## కారు - బైక్ ఢీ, ఇద్దరికీ గాయాలు







జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, డిసెంబర్ 29 కారు బైక్ ఎదురెదురుగా ఢీ కొని ఇద్దరు గాయపడిన సంఘటన పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి లోని పెట్రోల్ బంక్ కి వంద మీటర్ల దూరంలో ఆదివారం చోటు చేసుకుంది. వెల్దుర్తి ఎస్ఐ సమందర్ వలి అందించిన సమాచారం మేరకు.. సొంతూరు మండాది గ్రామానికి చెందిన గంద్రకోట మహేష్ శర్మ %ం/శీ% లక్ష్మీ చెన్నకేశవ శర్మ తన వృత్తి రీత్యా మాచర్ల పట్టణంలోని మైహోమ్ అపార్ట్మెంట్ లోని నాలుగో ఫ్లాట్ లో ఉంటున్నాడు. మహేష్ శర్మ వృత్తి రీత్యా డాక్టర్ గా సాగర్ లోని రైట్ బ్యాంక్ లోని గవర్నమెంట్ హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం కావటం తో వెల్దుర్తి మండలంలోని శిరిగిరిపాడు లో వేంచేసి ఉన్న అభయాంజనేయ స్వామి దేవాలయం కి స్వామి వారిని దర్శించుకొని తిరిగి మళ్లీ మాచర్ల వెళ్తున్న సమయంలో ఎదురుగా బైక్ మీద వస్తున్న వెల్దుర్తి గ్రామానికి చెందిన అలవాల శ్రీనివాస్ రెడ్డి వెంకటరెడ్డి అదుపు తప్పి రావటం తో కారు బైక్ ఎదురెదురుగా ఢీ కొట్టుకొని రోడ్డు పక్కన పడటం జరిగింది. ఈ సంఘటన లో బైక్ పై ఉన్న శ్రీనివాస్ రెడ్డి, కారు డ్రైవ్ చేస్తున్న మహేష్ శర్మ లకు గాయాలయ్యాయి. కానిస్టేబుల్ నాగబాబు చాకచక్యం తో కారు అద్దాలను తొలగించి క్షతగాత్రులను బయటకు తీశారు. విషయం తెలుసుకున్న వెల్దుర్తి ఎస్ఐ సమందర్ వలి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని గాయపడ్డ వారిని నర్సరావుపేట లోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు.

## ఈ రోడ్డంతా బురదమయం అధికారులు దృష్టి పెట్టి బాగు చేయాలని వేడుకొంటున్న గ్రామ ప్రజానీకం

జనసముద్రంన్యూస్, కారంపూడి, డిసెంబర్ 29 పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలం లోని నరమాలపాడు గ్రామంలోకి వెళ్ళే మెయిన్ రోడ్డు అంతా బురదమయంగా ఉంది. అధికారులు ఎలాగైనా దృష్టి సారించి రోడ్డుకి ఇరువైపులా వెళ్లే నీటిని రోడ్డు పై రాకుండా చేసిరోడ్డుపై నీరు నిలువ లేకుండా చేసి మురుగునీటి సమస్య లేకుండా చేయాలని పాదాచారులు, పలు స్కూల్స్ కి వెళ్లే విద్యార్థినీ విద్యార్థులు, పోలాలకు వెళ్లే రైతులు అధికారులను కోరుచున్నారు.





## రాగలపల్లె వారి వివాహ రిసెప్షన్ లో పాల్గొన్న రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి – జన సముద్రం డైలీ న్యూస్ , డిసెంబర్ 29

నేడు మధ్యాహ్నం రాయచోటి పట్టణం సుధా ఈవెంట్స్ నందు జరిగిన రాయచోటి పట్టణం కొత్తపేట వాస్తవ్యులు రిటైర్డ్ టీచర్ రాగలపల్లె వెంకటరమణ కుమారుడు రెడ్డి తరుణ్ వెంకట కల్పన గార్ల వివాహ రిసెప్షన్ వేడుకలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు గారు పాల్గొని వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు



## శ్రీ అనంతపురం గంగమ్మ తల్లిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు

లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ డిసెంబర్ 29




లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామం లో వెలసిన భక్తుల కోరికలను తీర్చే కొంగు బంగారం, శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి రాయలసీమలో అన్ని జిల్లాల నుంచి ఆదివారం వారి ముక్కు బళ్లను తీర్చుకోవడం కోసం సుదూర ప్రాంతాల నుంచి ఆటోలలోనూ ట్రాక్టర్లలోనూ వచ్చి అమ్మవారికి జంతుబలి ఇచ్చి ప్రసాదం ,కొత్త చీరలు, పసుపు కుంకుమ, నారికేళం తో గంగమ్మ తల్లికి నైవేద్యం ఇచ్చి దర్శించుకున్నారు భక్తులు తల్లికి కానుకలతో పాటు బోనాలను సమర్పించే సమయంలో ఊరేగింపుగా వచ్చారు కొందరు భక్తులు దేవస్థానం ఆవరణంలోనే స్నేహితులను, బంధువులందరినీ పిలుచుకుని విందు భోజనాలు ఏర్పాటు చేసుకున్నారు అమ్మవారిని దర్శించుకునే భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని అమ్మవారి భక్తులు, దేవాలయ పూజారులు తెలియజేస్తున్నారు



## ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య తనయుడు విష్ణు స్వరూప్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి

రామాపురం – జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్,29

కడప ఎమ్మెల్సీ సి. రామచంద్రయ్య తనయుడు విష్ణు స్వరూప్ ఆకస్మిక మరణం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి ఆదివారం ఉదయం విష్ణు స్వరూప్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు, అనంతరం ఎమ్మెల్సీ సి రామచంద్రయ్య కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు, అనంతరం మాజీ ఎమ్మెల్యే ద్వారక నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో భవిష్యత్ ఉన్న విష్ణు స్వరూప్ గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరం అని, కుమారుడి మృతితో విషాదంలో ఉన్న రామచంద్రయ్య కుటుంబానికి దేవుడు మనోనిబ్బరాన్ని ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి అన్నారు...



## నర్సరావుపేట లో పల్నాడు బాలోత్సవం కార్యక్రమంలో భాగంగా జరిగిన సాంస్కృతిక పోటీల్లో ముటుకూరు విద్యార్థిని ఎంపిక

### - మొదటి రోజు, రెండవ రోజు బహుమతులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులు

జనసముద్రంన్యూస్, డిసెంబర్ 29.

పల్నాడు జిల్లా నర్సరావుపేట లో జరిగిన పల్నాడు బాలోత్సవం కార్యక్రమాన్ని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రారంభించారు. వివధ విభాగాల్లో శనివారం మొదటి రోజు జరిగిన పోటీల్లో దుర్గి మండలం ముటుకూరు జడ్పీ హెచ్ హైస్కూల్ కి చెందిన 6వ తరగతి చదువుతున్న దివ్య జూనియర్స్ విభాగంలో “సోది చెబుతానమ్మా సోది” అంటూ అందర్నీ అలరించి విజేతగా నిలిచినట్లు ఉపాధ్యాయులు, కోచ్ గా వ్యవహరించిన రఘురాం శ్రీనివాసరావు తెలిపారు. అలాగే రెండవ రోజైన ఆదివారం జరిగిన సాంస్కృతిక పోటీల్లో అదే స్కూల్ కి చెందిన మరో విద్యార్థిని కూడా జూనియర్ విభాగంలో విజేతగా నిలిచినట్లు ఆయన తెలియజేశారు. అదే స్కూల్ కి చెందిన 6,7,8,9,10 తరగతులకు చెందిన మరి కొంత మంది విద్యార్థినీ విద్యార్థులు కూడా ఈ పోటీల్లో పాల్గొన్నారు.

# హిందూ దేవాలయాల వద్ద హలాల్ పద్ధతిని నిషేధించాలి

### అనంతపురం గంగమ్మ తల్లి దేవస్థానం నందు హలాల్ వద్దే వద్దు జట్కా పద్ధతే ముద్దు హిందూ సంఘాలు





లక్కిరెడ్డిపల్లె జన సముద్రం న్యూస్ డిసెంబర్ 29 లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ దేవస్థానం నందు ఆదివారం హిందూ సంఘాలు అయినటువంటి విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, ఆర్ఎస్ఎస్, గంగమ్మ దేవస్థానం ఆవరణంలో బోర్డింగులు ఏర్పాటు చేసి, పాంప్లెట్లు పంచుతూ దేవస్థానం పూజారులకు, అధికారులకు వినతి పత్రాలు సమర్పించే ఇప్పటినుంచి గంగమ్మ తల్లి ఆస్థానంలో హలాలు ను నిషేధించాలని కోరారు హిందూ సంఘం నాయకులు మాట్లాడుతూ మన దేశంలో ఎన్నో మతాలు ఉన్నప్పటికీ ప్రధానంగా మూడు మతాలు ఉన్నాయి ఏ మత విశ్వాసాలు ఆ మతాలకు ఉన్నాయి అయితే హిందూ మత విశ్వాసాలను దెబ్బతీసే విధంగా కొందరు హిందువులే ప్రవర్తిస్తున్నారు, ఇతర మతస్తులందరూ వారి మతాలకు అనుగుణంగా నడుచుకుంటారు కానీ మన హిందువుల్లో కొందరు మాత్రం ఇతర మతరాచారాలన్నింటినీ పాటిస్తుంటారు ఉదాహరణకు హిందూ దేవాలయాల దగ్గర జంతుబలి విషయంలో జట్కా పద్ధతి కాకుండా అలాల్ పద్ధతిని ఆచరిస్తున్నారు అలాంటి వారు ఇప్పటినుంచి వారి పద్ధతిని దయవుంచి మార్చుకోవాలని కోరుతున్నామన్నారు ఒకవేళ కచ్చితంగా మేము అలాగే తినాలి అనుకుంటే దేవస్థానం ఆవరణం లోకి తీసుకొచ్చి అలాల్ పద్ధతిని ఆచరించకూడదని హిందూ సంఘాలన్నీ తీర్మానించాయి కాబట్టి ఆ పద్ధతికి అలవాటు పడ్డవారు దయవుంచి ఇక్కడ కాకుండా వాళ్ళ ఇంటి వద్దనే ఆచరించాలని కోరుకుంటున్నామన్నారు అలాకాకుండా గంగమ్మ దేవస్థానం దగ్గర అలాలు పద్ధతిని ఆచరిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని, హిందూ ఆక్ట్ ప్రకారం కేసులు పెడతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గంగమ్మ భక్తులు, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, ఆర్ఎస్ఎస్ హిందూ సంఘ నాయకులు పాల్గొన్నారు

# బలిజలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

### రాజంపేట నియోజకవర్గం టిడిపి ఇంచార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం



రాజంపేట –జన సముద్రం డైలీ న్యూస్ డిసెంబర్ 29బలిజల అభివృద్ధి ఐకమత్యం తోనే సాధ్యం.రాయలసీమ బలిజ వధూవరుల వివాహ పరిచయ వేదిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజంపేట నియోజకవర్గం టిడిపి ఇంచార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం బలిజలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని,బలిజల అభివృద్ధి ఐకమత్యం తోనే సాధ్యపడుతుందని రాజంపేట నియోజకవర్గం టిడిపి ఇంచార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం అన్నారు. రాజంపేట టౌన్ , గీతాంజలి డిగ్రీ కాలేజీ లో జరిగిన రాయలసీమ బలిజ వధూవరుల వివాహ పరిచయ వేదిక కార్యక్రమానికి రాజంపేట మండల తోపాటు ఇతర ప్రాంతాల బలిజ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాయలసీమ బలిజ సంఘం సభ్యులు సుబ్రహ్మణ్యం ఘన స్వాగతం పలికి,ఘజమాల వేసి శాలువాలు కప్పి సత్కరించారు. బిలి సుబ్రమణ్యం మాట్లాడుతు అన్ని వర్గాల వారితో పాటు మనం కూడా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నారు.ఆర్థికంగా ఇతర కారాణాలతో ఇబ్బదులు పడుతున్న వారికి సంఘం తరపున సహకారం అందించాలి.చదువుకొనేవారికి చేయుతనివ్వాలి.రాజకీయ రంగంలో ఎదిగే వారికి మన సహాయ సహకారాలు అందజేయాలన్నారు.సమాజంలో మన వాళ్లకు మనం ఇచ్చే బట్టి ఇతర వర్గాలు కూడా మనకు మన సంఘానికి కూడా గౌరవం ఇస్తారన్నారు.ఎవ్వరికీ ఏ సహాయం కావాలన్న అందించేందుకు వెనుకాడబోయే ప్రసక్తే లెదని ఈసందర్భంగా వారు తెలియజేశారు.

## మొక్కలు ఎందుకు నాటాలి.ఈ సత్యాన్ని తెలుసుకోండి

కాశీనగరం అప్పారావు సర్కిల్ జన సముద్రం న్యూస్: డిసెంబర్ 29



ప్రముఖ జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్న సమర్పణ ఆలయం చైర్మన్, ఏపీ పిటిడిడి ఇ ఏ రాష్ట్ర అధ్యక్షులు, జె డి యు ఎస్ జాతీయ అధ్యక్షులు శాశ్వత నిత్య అన్న సమర్పకులు పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి.పితృదేవతల కోసం మొక్కలు.చెట్లు, ఆకులు పువ్వులు దేవతల కెందుకిస్టం. పర్యావరణం దెబ్బతిన్న నగరాలలో మనుషులు ఎందుకు హాయిగా జీవించలేకపోతున్నారుపూర్తి సమాచారం తెలుసుకుందామా. భూమి జలం అగ్ని వాయువు సూర్యుడు చంద్రుడు ఆకాశం ఇంద్రుడు ఇంతమందిదేవతలందరూ కష్టపడి ప్రకృతిని రక్షిస్తే ప్రకృతి భూమి మీద సమస్త జీవరాసులకు ఆహారం ఆక్సిజన్, నీరు తదితరాలను అందించి వాటి యొక్క జీవన మార్గంలో గమ్యాన్ని చేరుకోవడానికి తోడ్పడతారు పితృదేవతలకు శరీరం లేనందువల్ల వారికి ప్రకృతి సూక్ష్మంగా సహకరిస్తుంది అలాంటి విషయం ఒకటి తెలుసుకుందామా..మనం ఒకసారి పద్మపురాణంలోకి చూస్తే అందులో వేదవ్యాస మహర్షి ఇలా అంటారు. ఎవరైతే మొక్కలునాటి, వాటిని పెంచి పోషించిన వారికి అవి సంతానంతోసమానం. వీరు నాటిన మొక్కల మీద వర్షంకురిసినప్పుడు, ఆ ఆకుల మీదనుంచి జాలువారిన ప్రతినీటి బిందువు ఒక తర్పణంతో సమానం. ఆ చెట్టుకు ఎన్ని వేల ఆకులు ఉంటాయో, వాటి మీద ఎన్ని వేల నీటిబిందువులు పడతాయో, ఆ వ్యక్తికి అన్నివేల తర్పణాలువిడిచిన పుణ్యం చేరుతుంది. మరణానంతరం అతడుపితృలోకంలో ఉన్నా, స్వర్గంలో ఉన్నా, ఇతరలోకాల్లోఉన్నా, లేదా మళ్ళీ జన్మించినా, ఈ పుణ్యఫలం అతడినిచేరి అతడిని ఉద్ధరిస్తుంది. కనుక పితృ లోకాలలో ఏ లోకంలో ఉన్నా మనకు తోడుగా ఉండేది ప్రకృతి మాత్రమేనని అర్థమవుతుంది. కనుక మనిషి ప్రకృతిని పరిరక్షించి సమస్త జీవరాశులను పోషించి మానవత్వం చాటుకోవాలని ప్రముఖ జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ ఏపీ పి టి డి డి ఇ ఏ రాష్ట్ర అధ్యక్షులు జె డి యు ఎస్ జాతీయ అధ్యక్షులు మరియు శాశ్వత నిత్య అన్న సమర్పకులు పాణ్యం సుబ్రమణ్యం స్వామి పేర్కొన్నారు.

## మానవతా సేవలు అభినందనీయం



లక్కి రెడ్డి పల్లె జనసముద్రం న్యూస్ డిసెంబర్ 29 లక్కిరెడ్డిపల్లి మానవతా సేవా సంస్థ నెలవారీ సమావేశం యన్ జి హోమ్ నందు మానవతా అధ్యక్షులు డాక్టర్ యస్ యమ్ డి షపి నాయక్ ళీ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిధులుగా సెంట్రల్ కమిటీ డైరెక్టర్ వై. ప్రసాద్ యాదవ్, కన్వీనర్ ఆర్ శివయ్య పాల్గొన్నారు, వై. ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ త్వరలో అన్ని స్కూల్స్ నందు మానవతా ఆధ్వర్యంలో విద్యార్థుల కు నైతిక విలువలు పై అవగాహనా కల్పించి మెరిట్ విద్యార్థులకు నగదు బహుమతులు ఇస్తామన్నారు. అధ్యక్షులు డాక్టర్ షఫి మాట్లాడుతూ ఇప్పటికే 4 ఫ్రిజేర్ బాక్స్ లు ఒక శాంతి రథ%శీ% పనిచేస్తున్నాయని. పేద విద్యార్థుల ఎవరైనా ఉన్న%శీ%ట్లులైతే వారికి మానవతా తరుపున దాతల సహాకారం తో ఆర్థిక సహాయం చేస్తామన్నారు. ముఖ్య అతిది కె. బలరాం రాజు మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి మానవతా సేవలు అభినందనీయమని. మంచి సేవలు చేస్తున్నారని ఎలాంటి సహాయం కావాలన్నా నేను చేస్తనన్నారు. మానవతా సభ్యులు కె బలరామరాజును ఘనంగా సన్మానం చేసారు. ఈ కార్యక్రమం లో మానవతా డైరెక్టర్ రమణారావు, కోశాధికారి పి.రవిశంకర్, కార్యదర్శి బి శ్రీనివాసులు,శంకర్ ప్రసాద్,వి వి రమణ,రామక్రిష్ణ, వి ఆర్ వో కృష్ణ,యంగయ్య, రామచంద్ర పాల్గొన్నారు



## హిందూ ధర్మ రక్షణ ,

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతి నిది జీలుగుమిల్లి మండలం దేవాలయాల స్వయం ప్రతిపత్తి, గోరక్షణ ల కోసం %డ% మతమార్పిడులు కు వ్యతిరేకంగా హిందువులంతా సంఘటితమై జనవరి 5న విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో విజయవాడలో జరగబోయే హైందవ శంఖారావానికి హిందువులందరూ స్వచ్ఛందంగా తరలిరావాలని హైందవ శంఖారావం రాష్ట్ర కన్వీనర్ తనికెళ్ల సత్య రవికుమార్ పిలుపునిచ్చారు.. శనివారం రాత్రి జీలిగుమిల్లి మండలం అంకంపాలెం శ్రీ కోదండ రామాలయం నందు “హైందవ శంఖారావం” పోస్టర్ను విడుదల చేస్తూ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోగ్రామస్తులు, మాతృ మూర్తులు విశేషంగా పాల్గొన్నారు. వేదుల జనార్ధన రావు.

## ద్వారకాతిరుమలలో పలు అభివృద్ధి కార్యక్రమాల పరిశీలన మరియు పరామర్శ కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దిపాటి



(జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి)ద్వారకాతిరుమల , డిసెంబర్ 29: ద్వారకాతిరుమలలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారంవేస్తున్న సీసీ రోడ్డు పనులను మరియు నాణ్యతను పరిశీలించిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు. అనంతరం ద్వారకాతిరుమల అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి గుడి సెంటర్ వరకు కాలినడకన వెళ్లి రోడ్డు విస్తీరతను మరియు ఆర్ అండ్ బి కొలతలు మరియు ఆర్ అండ్ బి వారు కొలిచి వేసిన మార్కులను క్షుణ్ణంగా పరి శీలించి రోడ్లు మరింత విస్తారంగా ద్వారకాతిరుమలమరింత డెవలప్ అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటాను అని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు తెలిపారు. అనంతరంగ్రామంలో ఇటీవలే మరణించిన కోపల్లి (రవీంద్రబాబు)ముక్కయ్య, మరియు, ద్వారక తిరుమల మండల బీసీ సెల్ అధ్యక్షులు రేవూరి వెంకటేశ్వరరావు, కుటుం బాన్ని పరామర్శించి . అనంతరం. పెద్దింటి శ్రీనివాస్ సత్తిబాబు.వారి మేనల్లుడు ఇటీవలే మృతి చెందాడు వారి కుటుంబాన్ని పరామర్శించి వారందరి కుటుంబాలకి ధైర్యం చెప్పి. కూటమిప్రభుత్వం తరపునఏ సహాయం కావాలన్నా తనని సంప్రదించాలనికోరుతూ తన వంతుగాకృషిచేస్తాననిఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు తెలిపారు. ఈ కార్యక్రమాలు అన్నిటిలో వారితో పాటు ద్వార కాతిరుమల మండలం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు లంకా (సత్యనారాయణ) సత్తిపండు, ద్వార కాతిరుమల మండల జనసేన పార్టీ అధ్యక్షులు దాకారపు నరసింహమూర్తి, ద్వారకాతి రుమల మాజీ టిడిపి.జడ్పిటిసి తనయుడు ఓం ప్రకాష్ ,మాజీ ఎంపీపీ వేపూరి దాలయ్య, వారి తనయుడుకిషోర్, జనసేన పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ చిలుకూరి పని, జనసేన పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కోట అంజనీ కుమార్ , తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగ అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, మండల టిడిపి బీసీ నాయకులు మట్టపర్తి రూపేష్ కుమార్ ( బద్రి), జనసేన వీర మహిళ మనుబోలు అరుణకుమారి, తెలుగుదేశం పార్టీ టౌన్ ప్రెసిడెంట్ నరం త్రిమూర్తులు,ఎన్డీఏ కూటమి నేతలు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## హెడ్ కానిస్టేబుల్ ఆత్మహత్య....?

### - ఆత్మహత్యకు కుటుంబ కలహాలే కారణమా....?

మెదక్ జిల్లా ప్రతినిధి, కొల్చారం, డిసెంబర్ 29( జన సముద్రం న్యూస్):-



మెదక్ జిల్లా కొల్చారం పోలీస్ స్టేషన్లో హెడ్కానిస్టేబుల్ గా పనిచేస్తున్న సాయి కుమార్ శనివారం రాత్రి స్టేషన్ ముందున్న ఎస్సై క్వార్టర్ లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు . 1992 బ్యాచ్కు చెందిన సిహెచ్ 1140 సాయికుమార్ రెండు సంవత్సరాల క్రితం జరిగిన బదిలీలలో కొల్చారం పోలీస్ స్టేషన్ కు హెడ్ కానిస్టేబుల్ గా వచ్చాడు. గుంటూరు జిల్లాకు చెందిన సాయి కుమార్ కు సంగారెడ్డి జిల్లా జోగిపేట కు చెందిన లక్ష్మి తో వివాహం జరగడంతో జిల్లాలోని నర్సాపూర్ ప్రాంతంలో సుదీర్ఘ కాలం పనిచేయడంతో నర్సాపూర్ పట్టణంలో ఇల్లు నిర్మించుకొని గత కొన్ని సంవత్సరాలుగా నర్సాపూర్ లో నివసిస్తున్నాడు. నర్సాపూర్ పట్టణానికి చెందిన దివ్య టిఫిన్ సెంటర్ దివ్య అనే మహిళతో వివాహేతర సంబంధం హెడ్ కానిస్టేబుల్ సాయి కుమార్ కు ఉంది. గత కొన్ని రోజులుగా సాయికుమార్ వివాహేతర సంబంధం పెట్టుకున్న మహిళ భర్త సాయికుమార్ ను డబ్బుల కోసం వేధింపులకు గురి చేస్తు, డబ్బులు ఇవ్వకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని బెదిరింపులకు గురి చేస్తుండడంతో ఆందోళనకు గురైయ్యాడు. గత కొన్ని రోజులుగా తన చావే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతదని అంటూ, ఆత్మహత్య చేసుకుంటా అంటూ ఇంట్లో చెప్పాడని కుటుంబీకులు పోలీసులకు, కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ కి సమాచారం ఇచ్చారు. దీంతో ఎస్ఐ గౌస్ సాయి కుమార్ తో రెండు రోజుల క్రితం మాట్లాడారు. రెండు రోజుల్లో తానే సమస్యను పరిష్కరించు కుంటానని తెలపడంతో ఈ విషయం ఎస్సై హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు తెలిపారు. శనివారం రాత్రి విధులకు వచ్చిన సాయి కుమార్ అందరూ నిద్రించిన సమయంలో స్టేషన్ ముందున్న పాడుబడిన ఎస్సై క్వార్టర్ వెనుక భాగంలోనున్న చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సంఘటన స్థలం ను మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ సందర్శించారు. వెంటనే కొల్చారం పోలీసులు అతని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.



# యాపిల్‌ని కన్నడలో ఏమంటారో చెప్పండి?

కన్నడ స్టార్ సుదీప్ ప్రస్తుతం తన తాజా సినిమా 'మ్యాక్స్' సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు. ఈ నెల 25న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా కన్నడ మీడియాకు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ నేపథ్యంలో సుదీప్‌తో ఓ విలేఖరి.. 'మీరు కన్నడ నటుడు అయ్యుండి సినిమాకు ఇంగ్లిష్‌లో పేరు ఎందుకు పెట్టారు?' అని ప్రశ్నించాడు. దాంతో సుదీప్ కాసేపు మౌనంగా ఉండిపోయారు. అనంతరం ఆ విలేఖరి వైపు సూటిగా చూస్తూ.. అతనికి తనముందున్న మైకుల్ని చూపిస్తూ.. వీటిని కన్నడంలో ఏమంటారు? అనడిగారు. సదరు విలేఖరి నుంచి సమాధానం లేదు. 'సరే.. వీటిని ఇంగ్లిష్‌లోనే ఎందుకు పిలుస్తారు?.. నేను కన్నడ నటుడ్నని ప్రపంచానికి తెలుసు. ఎందుకంటే కన్నడలోనే మాట్లాడతాను కాబట్టి. నేనున్న సినిమా కన్నడ సినిమా అని కూడా అందరికీ తెలుసు. ఇక పేరుతో ప్రమేయం ఏముంది? అలా అయితే.. కర్ణాటకలో ఇంగ్లిష్ మీడియం స్కూల్స్ ఉండకూడదు. అసలు మీ సమస్య ఏంటి? ఏ ఫర్ యాపిల్ అంటారు కదా.. యాపిల్‌ను కన్నడలో ఏమంటారో చెప్పండి?' అని ప్రశ్నిచే సరికి సదరు విలేఖరి నీళ్లు నమిలాడు.

# అది నిజంగా నా విజయమే



'యానిమల్'కి ముందు కూడా త్రిప్తి డిమ్రీ సినిమాలు చేసింది. కానీ గుర్తింపు రాలేదు. కానీ 'యానిమల్' తర్వాత రాత్రికి రాత్రి స్టార్ అయి కూర్చుంది. రీసెంట్‌గా ఈ అందాలభామ మరో అఛీవ్‌మెంట్ కూడా సాధించింది. బాలీవుడ్‌లో తన తోటి హీరోయిన్లందర్నీ వెనక్కు నెట్టి నంబర్‌వన్‌గా నిలిచింది. ఇది ఎలా సాధ్యం? అనుకుంటున్నారా!.. అసలు విషయం ఏంటంటే.. అసలే బాలీవుడ్‌లో స్టార్ట్స్ తాకిడి ఎక్కువ. వారందరినీ దాటుకొని గూగుల్ సెర్చ్‌లో నంబర్‌వన్‌గా నిలిచింది త్రిప్తి డిమ్రీ. ఇది కూడా తక్కువ విషయమేం కాదు. ఈ పరిణామంపై తెగ సంబరపడిపోతున్నది ఈ అందాలభామ. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'నా గురించి తెలుసుకోవాలని ఇంతమంది ఉత్సాహపడ్డారంటే అది నిజంగా నా విజయమే. ఈ క్రేజ్‌కి కారణం 'యానిమల్'. థ్యాంక్యూ సందీప్ సార్. 'యానిమల్ 2' కోసం ఎదురు చూస్తున్నా. అందులోనూ అందరూ మెచ్చేలా నా పాత్ర ఉంటుంది.' అంటూ చెప్పుకొచ్చింది త్రిప్తి డిమ్రీ.



# క్రికెట్‌కి సచిన్.. ఇండియన్ సినిమాకు శంకర్

'శంకర్‌గారు కింగ్ ఆఫ్ ఇండియన్ సినిమా. క్రికెట్‌కు సచిన్ ఎలాగో, ఇండియన్ సినిమాకు శంకర్‌గారు అలా. అలాంటి శంకర్‌గారితో పనిచేయడం నా అదృష్టం. నానుంచి సోలో ఫిల్మ్ వచ్చి అయిదేళ్లయింది. ఇది నాకు ప్రత్యేకమైన సినిమా. ఈ మూవీ ఏ ఒక్కర్నీ నిరాశపరచదు.' అని రామ్‌చరణ్ అన్నారు. ఆయన హీరోగా రూపొందుతున్న చిత్రం 'గేమ్ ఛేంజర్'. ఎస్.శంకర్ దర్శకత్వంలో దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక పాన్ ఇండియా సినిమా జనవరి 10న విడుదల కానుంది. ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ అమెరికా డల్లాస్‌లో గ్రాండ్‌గా జరిగింది. ఈ కార్యక్రమానికి అగ్ర దర్శకుడు సుకుమార్ అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ "రంగస్థలం'కు రామ్‌చరణ్ జాతీయ అవార్డు తీసుకుంటాడని ఆశించా. కానీ రాలేదు. అయితే.. 'గేమ్ చేంజర్' ట్క్లైమాక్స్ చూశాక, ఈ సినిమాలోని రామ్‌చరణ్ నటనకు పక్కాగా జాతీయ అవార్డు వస్తుందనిపించింది.' అని తెలిపారు. 'మా సంస్థలో ఇది 50వ సినిమా. ఇంత పెద్ద బడ్జెట్ సినిమా తీయడం ఇదే ప్రథమం. శంకర్‌గారి సినిమా సెల్‌ఫోన్‌లో చూస్తే ఫీల్ రాదు. దాన్ని బిగ్ స్క్రీన్‌పైనే ఎక్స్‌పీరియన్స్ చేయాలి. రెండు తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ అంశాలు ఈ సినిమాలో చాలా కనిపిస్తాయి. శంకర్‌గారు అన్నీ తానై నడిపించారు. ఈసారి మామూలుగా కొట్టడంలేదు. గట్టిగా కొట్టబోతున్నాం.' అని దిల్‌రాజు నమ్మకం వ్యక్తం చేశారు. శంకర్ మాట్లాడుతూ 'పోకిరి, ఒక్కడు లాంటి మాస్ మసాలా సినిమా చేయాలి.. కానీ అందులో కూడా నా మార్క్ ఉండాలి అనుకొని ఈ 'గేమ్‌ఛేంజర్' చేశాను. ప్రభుత్వోద్యోగి, పొలిటీషియన్ మధ్య జరిగే సంఘర్షణే ఈ సినిమా. రామ్‌చరణ్ సెటిల్డ్‌గా చేశాడు. పంచెకట్టులో అప్పన్నగా అదరగొట్టేశాడు. ఈ సినిమాకి అందరూ ప్రాణం పెట్టి పనిచేశారు. రేపు ఆ కష్టాన్ని తెరపై చూస్తారు.' అని శంకర్ చెప్పారు. ఇంకా అంజలి, సంగీత దర్శకుడు తమన్, నిర్మాత అనిల్ సుంకర, డైరెక్టర్ బుచ్చిబాబు, ఎస్‌జే సూర్య కూడా మాట్లాడారు.

# ఈసారి ఆ తప్పు జరగదు..



ప్రభాస్ 'సలార్' సినిమా విడుదలై ఏడాది పూర్తయింది. ప్రశాంత్‌నీల్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 700కోట్ల వసూళ్లను రాబట్టిన విషయం తెలిసిందే. ఈ సినిమా చివర్లో దర్శకుడు ప్రశాంత్‌నీల్ 'సలార్ 2 –శౌర్యాంగ పర్వం'ను కూడా ప్రకటించేశాడు. దాంతో అభిమానులు సెకండ్ పార్ట్ కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో వారందరికోసం 'సలార్ 2' అప్‌డేట్‌ని ఇచ్చేశారు ప్రశాంత్‌నీల్. ఆయన మాట్లాడుతూ ' 'సలార్' భారీ విజయాన్ని సాధించినా.. ఒక దర్శకుడిగా ఆ సినిమా విషయంలో పూర్తి సంతృప్తిగా లేను. ఎక్కడో 'కేజీఎఫ్' ఛాయలు ఆ సినిమాలో కనిపిస్తుంటాయి. 'సలార్ 2 – శౌర్యాంగపర్వం'లో మాత్రం ఆ తప్పు జరగదు. ఓ కొత్త సినిమాను ప్రేక్షకులు చూస్తారు.' అని చెప్పుకొచ్చారు. ఇంకా మాట్లాడుతూ 'ఈ కథ రాసుకున్నప్పుడే రెండు భాగాలుగా తీయాలని నిర్ణయించుకున్నా. ఎందుకంటే ఇది దేవా– వరదా అనే ఇద్దరు స్నేహితుల కథ. మలుపులు, కుదుపులు లేకపోతే కథ రక్తికట్టదు. స్నేహం సాఫీగా సాగితే కిక్కుండదు. అందుకే.. వారిద్దర్నీ విడగొట్టాలి. వారి మధ్య ఓ పెద్ద అపా ర్థం సృష్టించాలి. ఒకరినొకరు అపార్థం చేసుకోవాలి. శత్రువులుగా మారాలి. ఈ త ర్వాత ఏమైంది? అనేది తెరపైనే చూడాలి. దాన్ని రివీల్ చేయలేను.' అంటూ నవ్వేశారు ప్రశాంత్‌నీల్.



# అనుకున్నట్టే ట్రోల్ చేశారు

మాటల్లో పొరపాట్లు దొర్లడం సహజం. ముఖ్యంగా సినిమాల విషయంలో ఓ పేరుకు బదులు మరో పేరు చెప్పేయడం ప్రతి ఒక్కరికీ జరుగుతూనే ఉంటుంది. ఇటీవల రష్మిక మందన్నా ఓ ఇంటర్వ్యూలో అలాంటి పొరపాటే చేసింది. విజయ్ 'గిల్లీ' సినిమా గురించి మాట్లాడుతూ 'నేను థియేటర్లో చూసిన తొలి సినిమా 'గిల్లీ'. వెండితెరపై చూసిన తొలి హీరో విజయ్ సార్. అందులోని పాటలంటే నాకు చాలా ఇష్టం. ఆ పాటలకు ఎన్నోసార్లు స్టేజ్‌పై డాన్సులు చేశా.' అని చెప్పుకొచ్చింది. అంతవరకూ బాగానే ఉంది.. చివర్లో 'గిల్లీ.. తెలుగులో మహేశ్ సార్ నటించిన 'పోకిరి'కి రీమేక్' అని సెలవిచ్చేసింది. నిజానికి 'గిల్లీ'.. మహేశ్ 'ఒక్కడు' సినిమాకు రీమేక్. మరి సోషల్ మీడియా ఊరుకుంటుందా!? ట్రోల్స్ మొదలయ్యాయి. ఆ వీడియో షేర్ చేస్తూ, రష్మికను ఆటపట్టించడం మొదలుపెట్టారు. దాంతో నాలిక కరుచుకున్న మన నేషనల్ క్రష్.. వెంటనే మరో వీడియో పోస్ట్ చేసింది.. 'గిల్లీ.. ఒక్కడు రీమేక్ కదా.. ఇంటర్వ్యూ అవ్వగానే అనుకున్నా వీడియోను ట్రోల్ చేస్తారని. అనుకున్నట్టే జరిగింది.. నిజంగా సారీ.. 'పోకిరి'ని అదే పేరుతో తమిళంలో రీమేక్ చేశారుకదా.. నాకు తెలుసు. ఏదేమైనా నాకు వారి సినిమాలన్నీ ఇష్టమే..' అంటూ ఫన్నీ ఎమోజీలు జోడించింది రష్మిక. ఇదిలావుంటే.. 'పుష్ప2' హిట్‌తో మంచి జోష్ మీదున్న ఈ అందాల భామ చేతులో ప్రస్తుతం దక్షిణాదితోపాటు బాలీవుడ్ ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. కుబేరా, ఛావా, సికిందర్, ది గర్ల్‌ఫ్రెండ్ చిత్రాల్లో ఆమె నటిస్తున్నది.



# గోదారిగట్టు ప్రేమకథ

సుమంత్ ప్రభాస్ కథానాయకుడిగా ఓ చిత్రం రూపొందుతున్నది. ఇంకా పేరు నిర్ణయించని ఈ చిత్రానికి సుభాష్‌చంద్ర దర్శకుడు. రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందుతున్న ఈ చిత్రం తొలి షెడ్యూల్‌ని పూర్తి చేసుకున్నది. పశ్చిమగోదావరి జిల్లాలోని రేలంగి, భీమవరం ప్రాంతాల్లో చిత్రీకరణ జరిపారు. యూత్‌ఫుల్ మ్యూజికల్ రొమాంటిక్ కామెడీ ఎంటైర్టైనర్‌గా ఈ సినిమా రూపొందుతున్నదని మేకర్స్ చెబుతున్నారు. నిధి ప్రదీప్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో జగపతిబాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. రాజీవ్ కనకాల, హర్షవర్ధన్, సుదర్శన్, రాజ్‌కుమార్ కసిరెడ్డి తదితరులు ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: సాయి సంతోష్, సంగీతం: నాగవంశీకృష్ణ